# తేటగా – CLEAR

యేసయ్య ఆశ్చర్యకరమైన నామముకు మహిమ కలుగును గాక !

మూలవాక్యం: రోమా 1:20 ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు.

*తేటగా అంటే స్వచ్ఛంగా,* నిర్మలంగా, అరమరిక లేకుండ, వంకర టింకరులు లేకుండా, పరివర్తన కలిగి పరిశుభ్రంగా, పరిశుద్ధంగా అని అర్థం. రహస్యము అని మనము అనుకొని చేసిన ఏ పనియైనా అది తప్పక తేటపరచబడుతుంది [లూకా 8:17 తేటపరచబడని రహస్యమేదియు లేదు; తెలియజేయబడకయు బయలుపడకయు నుండు మరుగైనదేదియు లేదు]. ఎందుకంటే మన దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది [Hebrews(హెబ్రీయులకు) 4:13 - మరియు ఆయన దృష్టికి కనబడని సృష్ఠము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్ప చెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది.]. కాబట్టి మనము అన్ని విషయాలలో తేటగా ఉండాలి.అవి ఏమిటో వాక్యములో పరిశీలిద్దాం :

1. **నా కన్ను తేటగా ఉండాలి:**

   లూకా 11:34 నీ దేహమునకు దీపము నీ కన్నే గనుక, **నీ కన్ను తేటగా నుంటె నీ దేహమంతయు వెలుగు మయమై యుండును;** అది చెడినదైతే నీ దేహమును చీకటిమయమై యుండును.

2. **నా మాటలు తేటగా ఉండాలి:**

   సామె 8:6-9 నేను శ్రేష్ఠమైన సంగతులను చెప్పెదను వినుడి నా పెదవులు **యథార్థమైన మాటలు** పలుకును, నా నోరు **సత్యమైన మాటలు** పలుకును దుష్టత్వము నా పెదవులకు అసహ్యము నా **నోటి మాటలన్నియు నీతిగలవి** వాటిలో మూర్ఖతయైనను కుటిలతయైనను లేదు **అవియన్నియు వివేకికి తేటగాను తెలివినొందినవారికి యథార్థముగాను ఉన్నవి.**

3. **నా భావము(మాటలు) తేటగా ఉండాలి :**

   ద్వితీ 17:11 వారు నీకు తేటపరచు భావము చొప్పునను వారు నీతో చెప్పు తీర్పుచొప్పునను నీవు తీర్చవలెను. వారు నీకు తెలుపు మాటనుండి కుడికిగాని యెడమకుగాని నీవు తిరుగ కూడదు.

   Ex :- ద్వంద్వార్థాలు[double meaning] ఉండకూడదు.. etc....




**4. నా హృదయం తేటగా ఉండాలి:**

సామె 15:11 పాతాళమును అగాధకూపమును యెహోవాకు కనబడుచున్నవి **నరుల హృదయములు మరి తేటగా ఆయనకు కనబడును గదా?**

**5. నా ప్రవర్తన తేటగా ఉండాలి:**

1 యోహాను 3:10 **దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును.** నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు.

**6. నా మార్గములు తేటగా ఉండాలి:**

కీర్తనలు 25:4 **యెహోవా, నీ మార్గములను నాకు తెలియజేయుము నీ త్రోవలను నాకు తేటపరచుము.**

**7. నా పని(పరిచర్య) తేటగా ఉండాలి:**

1 కొరింథీ 3:12,13 ఎవడైనను ఈ పునాదిమీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైనవాటితో కట్టినయెడల, వాని వాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలు పరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును

**8. నా బోధ(క్రీస్తును గూర్చిన మర్మము) తేటగా ఉండాలి:**

Ephesians(ఎఫెసీయులకు) 3:8,9,10,11 - దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని(మూలభాషలో-అడుగుజాడలు పట్ల శక్యముకాని) క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు(లేక గృహనిర్వాహకత్వము) ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.

**9. నా జీవితం క్రీస్తు పత్రికలవలె తేటగా ఉండాలి:**

2 కొరింథీ 3:3 రాతిపలక మీదగాని సిరాతోగాని వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకల మీద జీవముగల దేవుని ఆత్మతో, మా పరిచర్యమూలముగా వ్రాయబడిన **క్రీస్తు పత్రికయైయున్నారని మీరు తేటపరచబడుచున్నారు.**

ALERT:2 కొరింథీ 3:14-16 మరియు వారి మనస్సులు కఠినములాయెను గనుక నేటి వరకును పాతనిబంధన చదువబడునప్పుడు, అది క్రీస్తునందు కొట్టివేయబడెనని వారికి **తేటపరచబడక, ఆ ముసుకే నిలిచియున్నది.** **నేటి వరకును మోషే గ్రంథము వారు చదువునప్పుడెల్ల ముసుకు వారి హృదయముల మీద నున్నది గాని వారి హృదయము ప్రభువువైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు ముసుకు తీసివేయబడును.**

**మనము అన్ని విషయములలో తేటగా ఉండునట్లు పరిశుద్ధాత్మ దేవుడు సహాయము చేయును గాక.... ఆమెన్**